# సినిమాకు....

### "ఎస్పారెస్"

"ఇవ్వాళింకా నిద్ర పట్టలేదేరా? తెగ ఆలోచిస్తున్నావ్?" రామూ ఒకటే గోడవ.

"నీ మాటలతో వస్తున్న నిద్దర కాస్తా పదిమైళ్ళ వెనక్కు వెళ్ళింది."

"అయితే మాట్లాడనులే. నిద్రా దేవిని ఆహ్వానించుకో."

✤ ✤ ✤

రేపు సినిమాకు వెళ్ళకుండా వుండటం ఎలాగా అని ఆలోచిస్తున్న నాకు అప్పుడు నిజంగా నిద్ర రావటంలేదు. (ఈ నా ఆలోచన సినిమాకు వెళ్ళటం ఎలా అని ఆలోచిస్తున్నవాళ్ళకు ఆశ్చర్యం కలిగించవచ్చు).

సాయంత్రం పార్కు దగ్గర విడిపోయేప్పుడు, రామ్మూర్తిగారు "రేపు సినిమాకు పోదాం" అన్నారు, వెంటనే సత్యనారాయణగారు "ఓ యస్. ఫస్టు షోకే వెళ్ళదాం" అన్నారు.

అప్పటికి వారం రోజుల నుంచి డబ్బుతో సంబంధించిన వ్యవహారాలు, వాటి ప్రస్తావనలు వచ్చే అవకాశాలు వున్నచోట్లకు యోజన దూరం పారిపోతున్న నా ముందే యీ ప్రస్తావన వచ్చేసరికి నా గుండెల్లో పెద్ద రాయి పడ్డది.

అసలు యింటర్మీడియేటు యూనివర్సిటీ పరీక్షలు 10 రోజు లుండగా ఏ తత్వశాస్త్ర పాఠ్య గ్రంథ పరిమాణాన్ని ప్రథమ పర్యాయం వీక్షించినప్పుడు పడ్డ రాయి గూడా యింత పెద్దది కాదు.

దీన్నిబట్టి, నాకు డబ్బంటే విరక్తి కలిగిందని, లేక నేను పీనాసినని, సినిమాలు నాకు పరమ శత్రువు అని అనుకోడం భ్రమ. అసలు సంగతేమిటంటే, ఈ నెల యింటి నుండి డబ్బు కరెక్టుగా ఫస్టు తారీఖుకు రాలేదు. ప్రతి నెలా ఫస్టుకే యం. వో. అందుతోంది కాబట్టి ఈ నెల గూడా అలాగే వస్తుందని అనుకున్న నేను, క్రిందటి నెలాఖరున మిగిలిన అయిదు రూపాయలు ఆ రోజునే ఖర్చు చేశాను.

కాని, అదేమి ఖర్మమో ఫస్టు కాదుగదా ఇవాళ పదో తారీఖు కూడా యం. వో. రాలేదు. మొన్ననే పెట్టె అడుగున వున్న పోస్టు కార్డుతో రిమైండర్ కూడా పంపించాను.

మా రూమ్ మేట్ రాముని ఒక అయిదన్నా అడుగుదా మనుకున్నా కాని, ఎన్నడూ అడగని వాడిని యివ్వాళ అడగాలంటే సిగ్గేసింది.

నాకు మొదటినుంచీ అంతే. ఎవర్నయినా డబ్బడగా లంటే కాళ్ళు వణుకుతాయి. డబ్బుతీసుకొన్న తరువాత "థాంక్సు" అనీ, "నీ ఉపకారం మరచిపోనురా" అనీ, రెండు మూడు రోజుల్లో తప్పకుండా యిస్తానని, అనవలసిన మాటలు అనడం చేతకాదు. చేతగాదంటే ఆ మాటలు నే ననేటప్పుడు బహుశా సహజంగా వుండక డ్రమెటిక్‌గా వుంటాయని నా అనుమానం.

ఎప్పటికైనా అవసరం రాకపోదని, ఈ మాటలు ప్రాక్టీస్ చేయడానికి క్రిందటి సంవత్సరం ఒక ట్రయల్ వేశాను. రమేశ్ రూముకు బయలు దేరాను. దోవలో నాకేని ఏవిధంగా ఎన్ని రూపాయలు అడగాలో రిహార్సల్ వేసుకుంటూ తీరా వెళ్ళేసరికి వాడేదో కథ చదువుతూ, దానిమీద నా అభిప్రాయం చెప్పమన్నాడు. అసలు సంగతి ఎత్తడానికి అవకాశంలేక మూడు గంటలసేపు ఆ కథ మీద నా అభిప్రాయం దంచి, అకృత కార్యుడనై తిరిగి వచ్చాను. అప్పటి నుంచి యిప్పటిదాకా మళ్ళీ అటువంటి ట్రయల్ వేయలేదు. అందుకనే యివాళ రాముని అడగనూ లేదు.

ఇటువంటి పరిస్థితుల్లో, రామ్మూర్తిగారు "రేపు సినిమాకు పోదాం" అనగానే నా గుండెల్లో అనేవో కృష్ణరాయల "భద్రేభ సందోహ సాహా ప్రకరం బులు" పరుగెత్తినట్లనిపించింది.

"అయామ్ సారీ, రేపు నాకు వేరే ఎంగేజిమెంట్ వుంది. నేను రాలే"నని చెబుదామనుకున్నాను. కాని అలవాటులేని అబద్ధ మాడటానికి, బుద్ధి ప్రోత్సహించినా, మనస్సు అంగీకరించలేదు. నోరు పెగ లేదు. అతి ప్రయత్నం మీద నోరు పెగిలేసరికి "గుడ్‌నైట్ రేపు కలుస్తాముగా" అంటూ వాళ్ళిద్దరూ సైకిలెక్కారు. "అబద్ధ మాడటానికి తెరచిన నోటితోనే "గుడ్‌నైట్" చెప్పి హోటలువైపు తిరిగాను. అబద్ధమాడే అవసరం తప్పినందుకు మనస్సు అభినందించినా, బుద్ధిమాత్రం చివాట్లు పెడ్తూనే వుంది. హోటల్లో భోజనం కానిచ్చి రూమ్‌కు బయలుదేరా.

✤ ✤ ✤

గడియారం మేక్సిమమ్ గంటలు కొట్టేసి, అప్పుడే 2 గంటలైంది. రేపు ఎలా తప్పించుకోవాలి అనే ప్రాబ్లమ్ రెండు మూడు ఇంటర్ టెక్స్ట్‌బుక్స్, కామన్‌సెన్స్ (కామన్ సబ్జెక్ట్) పూర్తి చేసిన నాకు ఎంతకీ సాల్వ్ అవడం లేదు. "రేపు ఆదివారంనాడు యం. ఓ. రావడం కుంభమేళ కొమ్ము లాంటిది. ............" ఏ మాట చెప్పకుండా రేపు రామ్మూర్తిగారిని కలుసుకోడం మానేస్తే అన్ మేనర్లీగా వుంటుందేమో?" ........."నిన్న రాముని ఓ అయిదు అడిగితేనో?" ......ఈ ఆలోచన రాగానే పూర్వ పరిచితమైన గుండె దడ పలుకరించింది. శ్రీ మహావిష్ణువు "[illegible]" ఎందుకయ్యాడో బోధపడింది. దాంతో ఆ ఆలోచన విరిగిపోయింది.

ఇలాగే ఏవో బలహీనమైన ఆలోచనలు రెండు మూడు వచ్చి విరిగిపోయాయి.

తాలూకాఫీసులో బంట్రోతు రెండు గంటలు గట్టిగా కొట్టి అయిదు నిమిషా లయిన తరువాత ఇంకొక గంట కొట్టాడు.

ఇంతలో ఒక ఐడియా స్ట్రయిక్ అయింది. రేపు ప్రొద్దునే వెళ్ళి రామ్మూర్తిగారితో "నాకు అర్జంటు పనుంది. ఇవాళ షోకు రాలేను" అని చెబుదా మని పించింది. "అయిన కర్మం బొలికి ఏం పని" అని అడిగితేనో?" —చెప్పవలసిన పని గురించి ఆలోచిం



## అతిమూత్రవ్యాధి నశించును

మూత్రంలో చక్కెర పోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది మిక్కిలి ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడిన వారు ఆరోజు కారోజు మృత్యువును సమీపిస్తుంటారు. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో గాని, లేక చక్కెర లేకుండగాని మూత్రం, బయటకు వెడలటము, దురద మొదలైనవి. వీనస్ ఛారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యుముఖమునుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవరోజు నుండే మూత్రంలో చక్కెర తగ్గించి, అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పథ్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరంలేదు. వివరములకు ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి: ఉచితంగా పంపెదము. 50 బిళ్లలబుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.

ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రిసెర్చి లేబొరేటరీ (A.H.W.)

పోస్టు బాక్సు నెం. 587, కలకత్తా.



"హల్లో మీరు షోకు వెళ్ళలేదేం?" అన్నాను నేను

పడటం ప్రారంభించాను. ఏమీ తోచలేదు. చివరకు విసుగుపుట్టి అప్పుడు ఏది తట్టితే అదే చెబుదా మనే దృఢ నిశ్చయంతో నిద్రపోయాను.

✦ · ✦

మరునాడు నిద్ర లేచేసరికి "ఎందు కొచ్చిన అబద్ధాలు? రాము దగ్గర ఒక అయిదు పదులు తీసుకుని హాయిగా సినిమాకు వెళ్ళగూడదా" అనిపించింది.

ఎలాగో మనసును దిట్టపరచుకుని అడగటానికి నిశ్చయించుకున్నాను.

రాము అప్పుడే బట్టలు వేసుకుని ఎక్కడికో బయలుదేరబోతున్నాడు. నేను అడుగుదా మనుకుంటు న్నాను. ఇంతలో వాడే నావైపు తిరిగి "ఏరా, యింటి నుంచి డబ్బు వచ్చినట్టు లేదు, ఓ టెన్ ఏమన్నా? కావలిస్తే తీసుకో" అన్నాడు.

"అక్కర్లేదురా, నా దగ్గ రింకా డబ్బుంది" అనే మాట అప్రయత్నంగా వచ్చేసింది. వాడు వెళ్ళిపోయాడు.

"అక్కర్లేదురా!" అన్నందుకు, నా మీద నాకు బలే కోపం వచ్చేసింది.

ఇక గత్యంతరం లేక రాత్రి ఆలోచన ఫైనల్ చేసి కొని రామమూర్తి గారి దగ్గరకు బయలుదేరాను. ఆయన యింటి దగ్గరే వున్నారు.

వైజాగ్ నుంచి మిత్రుడొకడొచ్చాడని, వాడు సాయంత్రం మెయిల్లో మద్రాసు వెళ్తున్నాడనీ, వాడిని స్టేషనువరకూ సాగనంపాలనీ, అందుచేత సినిమాకు రాలేనని, గుక్క తిప్పుకోకుండా చెప్పేశాను.

నేను చెప్పటమే అంత సహజంగా వుందో, లేక తడబడినా ఆయన పెద్దమనిషి కాబట్టి నా తడబాటును అంతగా పట్టించుకోలేదో చెప్పలేను కాని, ఆయన మాత్రం "నెవర్ మైండ్, దీనికోసం యిక్కడిదాకా వచ్చారా? ... అయితే రేపు సాయంత్రం పార్కులో కలుస్తారుగా" అన్నారు. "గుడ్ బై" చెప్పి విజయ గర్వంతో నివాసాభిముఖుడ నైనాను.

రూముకు వెళ్ళేసరికి, అక్కడ మా పూర్ణచంద్రం వున్నాడు. తా నేదో పనిమీద యిక్కడికి వస్తుంటే, మా నాన్నగా రతనికి డబ్బు యిచ్చి పంపారనీ, ఆయన అర్జంటు పని మీద ఏదో వూరు వెళ్ళడంచేత ఈ సారి డబ్బు పంపటం యింత ఆలస్యమైందనీ చెబుతూ పది పదులు యిచ్చాడు.

తొందరపడి రామమూర్తిగారితో "షోకు రాలే"నని చెప్పినందుకు నన్ను నేను నిందించుకున్నాను. "ఒక్క అరగంట ఆగి వున్నా బావుండేదే" అని బాధపడ్డాను. కాని అనవలసిన దేదో అప్పటికే అయిపోయింది.

సాయంత్రం పార్కుకి వెళ్ళేసరికి గేటు దగ్గరే రామమూర్తిగారు, సత్యనారాయణగారు కనిపించారు.

"హల్లో! మీరు షోకు వెళ్ళలేదేం?" అన్నాను నేను.

"మీరు వైజాగు రావటం లేదుగదా; అందుకని రేపే వెళ్దామనుకుని మేమూ మానుకున్నాం... సరే కాని, మీరు మిత్రుణ్ణి స్టేషనువరకు పంపాలని అన్నారుకదా! మళ్ళా పార్కుకు వచ్చారేం?" అన్నారు రామమూర్తి గారు.

వాడు మెయిలుకు వెళ్తా డనుకున్నా. కాని "ఇప్పుడే పోతానురా" అంటూ మధ్యాహ్నం పాసింజరులోనే వెళ్ళాడండి" అన్నాను. ఈసారి అబద్ధానికి ఎక్కువ శ్రమ పడవలసిన అవసరం లేకపోయింది.

"అలాగే ఉంటేం. సినిమా కింకా అరగంట టైముంది. ఇప్పుడే వెళదాం పదండి" అన్నారు సత్యనారాయణగారు.

"తథాస్తు" అన్నాను నేను.